# కాంగ్రెస్‌ను నమ్మేదే లేదు

- మూడు గంటల కరెంటు వద్దు
- 24గంటల కరెంటు కావాలే
- కాంగ్రెసోళ్లు పూటకో మాటతో పరేషాన్ చేస్తున్రు
- నమ్మి మోసపోం..
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే ఓటేస్తం
- స్పష్టం చేసిన రైతులు:




**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : 'కాంగ్రెస్‌కు ఓటేస్తే బాయిలకాడ మీటర్ల పెడుతరని మాకిప్పడు అర్థమైంది. నిన్ననే బీజేపీ కేంద్ర మంత్రి నిర్మలమ్మ కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం టీవీల్లో జూసినం. కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో బాయిల కాడ మీటర్లు పెట్టడానికి అక్కడి ప్రభుత్వాలు ఒప్పకున్నట్లు వార్తలు జూసినం. ఒక్క కేసీఆరే దీన్ని వ్యతిరేకించినట్టు కేంద్ర మంత్రే చెప్పింది. పాపం కేసీఆర్ ఇన్నాళ్లూ మీటర్ల మాట చెప్తే ఏమో అనుకున్నం. కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాటలు నిజం కావొచ్చనుకున్నం. కానీ, ఇప్పడు అసలు రంగు బయటపడ్డది. ఇంకా నయం. ఎలక్షన్ల తర్వాత అయితే మోసం జరిగేది' అని జిల్లా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.**

## మోటర్ల వద్ద నిద్రబాధ తప్పింది..

భైంసా, నవంబర్ 23 : తెలంగాణ ప్రభుత్వంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతున్నది. దీంతో ఈ ఏడాది పంట పుష్కలంగా పండింది. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే పరిస్థితి లేదు. నాణ్యమైన విద్యుత్ ఉచితంగా అందుతుండడంతో సంతోషంగా ఉన్నాం. కాంగ్రెస్ వస్తే 10 హెచ్‌పీ మోటార్లు కొనుగోలు చేయాలి. 3 గంటలకే కరెంటు ఇస్తామనే వార్తలు వినిపిస్తున్నాయి. ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా ఉండాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కావాలి.



**- రావుల శివ, రైతు (భైంసా)**

## కరెంటు క్షణం పోవడం లేదు..



భైంసా, నవంబర్ 23 :గత కాంగ్రెస్ పాలనలో సరిగ్గా కరెంటు ఉండేది కాదు. పొలాల వద్ద తోటి రైతులతో కలిసి మోటర్ల వద్ద కరెంటు కోసం పడిగాపులు పడేవాళ్లం. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నారు. కాంగ్రెస్ పాలకులు 3 గంటల విద్యుత్ చాలు, 10 హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేసుకోవచ్చని చెప్పడం హస్యాస్పదంగా ఉంది. 10 హెచ్‌పీ మోటార్లతో వ్యవసాయం చేస్తే ఇచ్చిన కరెంటు సరిపోకపోవడంతో పాటు మోటర్లు కాలిపోయి ట్రాన్స్‌ఫార్మర్లు పేలే అవకాశం ఉంది.

**- అయిటి సాయి, రైతు(భైంసా)**

## మళ్లీ కేసీఆరే సీఎం కావాలే..



భైంసా, నవంబర్ 23 : ఉమ్మడి పాలకుల ఏలుబడిలో కరెంటు కష్టాలను ఏ రైతు మరిచిపోలేదు. ఆ నాడు వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు కరెంటు ఇచ్చిన విధానం వేరు. సీఎం కేసీఆర్ పాలనలో అందిస్తున్న విధానాన్ని, పలు కూడలిలలో కూర్చొని రైతులు బేరీజు చేసుకుంటున్నారు. రైతులు 10 హెచ్‌పీ సామర్థ్యం గల మోటర్లతో 3 గంటల విద్యుత్ ఇస్తామన్న మతిలేని రేవంత్ రెడ్డి మాటలకు యావత్ తెలంగాణ రైతాంగం గమనిస్తుంది. మూడోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకొని 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను మూడవ సారి ఇప్పించుకుంటాం.

**- నర్సయ్య, రైతు(భైంసా)**

## ధరణితో రైతులకు మేలు

భైంసా, నవంబర్ 23 : తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల తహసీల్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తవుతుంది. వెంటనే వేలి ముద్రల ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తయి పాస్‌బుక్‌లోకి పేరెక్కిస్తున్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణి తీసేసి భూమాత పోర్టల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో అయోమయంగా ఉంది. కౌలు దారులు, అనుభవదారుల కాలమ్ అంటూ మళ్లీ పరిస్థితి మొదటి వస్తుంది. **- ఎండీ నహీం(భైంసా)**



## ధరణి లేకుంటే అధోగతే..



భైంసా, నవంబర్ 23 : గత ప్రభుత్వాల హయంలో రెవెన్యూ పరిపాలన రైతుల పాలిట శాపంగా ఉండేది. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా రైతులకు చాలా వరకు మేలే జరిగింది. గతంలో ఉన్న తప్పులను సరిదిద్దేందుకు రైతుల భూములకు రక్షణగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ మళ్లీ 50 ఏళ్ల క్రితం నాటి పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకవస్తామని చెప్పడం రైతులకు మోసం చేయడమే అవుతుంది.

**- ఆశా( భైంసా)**

## దళారుల ప్రమేయం పెరుగుతుంది..

కాంగ్రెస్ వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామనడం విడ్డూరంగా ఉంది. గతంలో రైతులు పడిన కష్టాలు మళ్లీ వస్తాయి. కాంగ్రెస్ తెచ్చే భూమాత పోర్టల్‌లో తగాదాలు, కొట్లాటలు పెరుగుతాయి. రికార్డుల్లో పేర్ల మార్పులు చేర్పులతో గొడవలు మొదలవుతాయి. ధరణి పోర్టల్ రద్దుతో దళారుల ప్రమేయం పెరుగుతుంది. రైతులకు భూ సమస్యలు ఎక్కువవుతాయి. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చిన తర్వాత భూ సమస్యలు తగ్గిపోయాయి.

**- ఖాలీద్(భైంసా)**





## 3 గంటలిత్తె ఒక్క మడిసుత పారది ..

*భైంసాటౌన్, నవంబర్, 23 : కాంగ్రెసోళ్లు మూడు గంటలు కరెంటు ఇస్తామంటే రైతులు వ్యవసాయం బంద్ పెట్టుకోవాలని అనుకుంటున్నరో ఏందో. మూడు గంటల కరెంటుతో పొలం తడవదు. 24 గంటల కరెంటుతోనే పంటలు పండిచుకుంటూ సంతోషంగా ఉంటున్నాం. రైతుబంధు పైసలు పడుతున్నయ్. ఉన్న కరెంటుతో నీరు పుష్కలంగా వత్తున్నయ్. అనుకున్న సమయానికి పంటలు చేతికి అత్తున్నయ్. నేను ఇప్పుడు రెండో పంటగా మక్క సాగు చేస్తున్నాను. రైతులను ఇబ్బంది పెట్టే మాటలు మాట్లాడితే మంచిది కాదు. 10 హెచ్‌పీ మోటర్లు అందరికీ ఉంటయా. వాటికి పైసలు ఎన్ని కావాలే..? ఎవలిత్తరు.. ? చేసిన కష్టానికి లాభం లేకుండా వ్యవసాయం చేయాల్న రైతులు ? మూడు గంటల కరెంటు ముచ్చటే వద్దు.*

***-సంజీవ్(మాటేగాం)***



## ధరణితో

## భూముల ధరలు పెరిగినయ్ ..

భైంసాటౌన్, నవంబర్, 23 : ధరణి పోర్టల్ వల్ల భూములకు భద్రత పెరిగి ధరలు కూడా పెరిగినయి. గతంలో పట్వారులు పట్టా మార్పిడి కోసం ఎంతో ఇబ్బంది పెట్టేవారు. రెండున్న కాడా మూడు రాసి ఇదేంది అంటూ రైతులను గోస పెట్టి లంచాలు తీసుకునేటోళ్లు.. వాళ్ల చుట్టూ తిరిగి చెప్పులు అరిగేవ్. ఇప్పుడు ఆ గోస లేదు. ధరణి ఉండడం వల్ల వేలి ముద్ర పెట్టి పేరు ఎక్కించుకుంటున్నారు. పట్టా మీదికి వేరేవాళ్లు రాకుండా బందోబస్తుగా ఉన్నది. ధరణి మీద నాకు నమ్మకం ఉంది.

**- బాబు, రైతు(మాటేగాం)**

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677